అమృత్‌కిరణ్ కథలపోటీలో కన్సోలేషన్ బహుమతి పొందిన కథ (250/-)

# పన్నెండో ఎక్కం

కాశీనాథ & కాశీనాథ

హఠాత్తుగా నిర్లక్ష్యం అదృశ్యం అవుతూ సౌహార్ద్రభావానికి స్థానం ఇస్తోంది... శబ్దగ్రహణయంత్రాలు లేని వాళ్ళు అవి పెట్టుకుని చెప్పిన పనులు చేసెయ్యటం మొదలుపెట్టారు...



పోస్ట్‌మేన్, పేపరు అబ్బాయి గోడమీది నుంచి విసిరెయ్యటం మానేసి సైకిలు ఆపి ఇంట్లోకి వచ్చి పేరు పిలిచి మరీ ఇస్తున్నారు ఉత్తరాలు, పేపర్లు...

చిందరవందరగా ఉన్న బొమ్మలు క్రమ శిక్షణ నేర్చుకుని ఉన్నతాసన గౌరవం పొందు తున్నాయి...

క్రిందటి ఋతువులో అయిదూ, పదిగా వినిపించిన ధ్వనులు ఇప్పుడో పెరిగి పదీ పది హేనుగా వినిపిస్తున్నాయి...

కొందరు రాబర్టు బ్రూసుకి గురు వందనంచేసి అక్షయతూణీరంలో నుంచి నమస్కార బాణాలు వేస్తూ ఇచ్చేవాళ్ళని నేర్పుగా పట్టు కుంటున్నారు....

ఒక్కొక్క నమస్కారం గురితగిలితే అయిదు రూపాయిలనీ, తగలకపోతే హామీనీ పట్టుకొస్తోంది. ప్రతీమనిషీ తనకి ఇన్నాళ్ళూ ఎంతమంది ఎన్ని విధాలుగా సేవ చేసిందీ తెలుసుకుని ఆశ్చర్యాందోళనలో మునిగిపోతున్నాడు...

సంతోషంగా ఇవ్వాల్సినవి కొంత నిర్భంధం గా అడగబడు తున్నాయి...

ఈ నెల మాత్రం మీ జీతం కన్నా మా ఆదాయం ఎక్కువ అంటున్నారు పుచ్చుకునేవాళ్ళు...

సంవత్సరానికి పన్నెండు నెలలు మాత్రమే ఉన్నందుకు బాధపడుతున్నారు ఇచ్చుకునేవాళ్ళు..

పండుగ పందిళ్ళు రంగు కాగితాలతో నిండినట్లుగా ప్రకృతి అంతా నమస్కారాలూ,

చిరునవ్వులతో నిండి వసుధైక కుటుంబం నిజంగా వచ్చేసిందన్న భ్రాంతి కలిగిస్తోంది...

గర్వంగా తలెత్తి చూస్తున్న శమీ వృక్షాన్ని మిగతా చెట్లు అసూయగా చూస్తున్నాయి...

పల్లెటూరి స్కూళ్ళలో పాఠాలజోరు తగ్గి పాటల జోరు పెరుగుతోంది... పిల్లలు ధనుర్ధారులై రంగుల ప్రపంచాన్ని సృష్టిస్తున్నారు."

ఈ ఋతులక్షణాలన్నీ కనిపించగానే 'దసరా ఋతువు వస్తోంది' అనుకున్నాడు సుందరరావు.

ఆయుధపూజకి సమయం కాబట్టి ఈ మధ్య వాడకంలో లేని ఆయుధాలు (ఇంట్లో ఎక్కువగా ఉండకపోవడం, ఊరువెళ్ళినట్లు చెప్పించడం, వాయిదాలు వెయ్యడం వగైరా) అన్నీ బయటికి తీసిపూజా గృహంలోకి చేర్చి పూజ చేస్తున్నాడు.

అన్నీ కలిపినా కూడా నమస్కారాస్త్రంతో ఢీకొని పోటీ చెయ్యలేక నిర్వీర్యం అవుతున్నాయి.

ఎలాగూ ఇవ్వకతప్పనివి సాధ్యమయినంత స్టయిలిష్‌గా ఇస్తున్నాడు.

ఇచ్చినవన్నీ డైరీలోకి ఎక్కిస్తున్నాడు. డైరీలో పేజీ నిండుతోంది. తప్పించుకోవడానికి తరచుగా ఏదో సినిమాకి వెళ్ళడం, అక్కడ కనిపించినా కూడా అడిగేవాళ్ళు అడుగుతూ ఉండటంవల్ల రెండువిధాల నష్టం అనుభవం అయింది.

ఒక వ్యక్తికి అయిదు రూపాయలు ఇస్తానని చెప్పి పది రూపాయల నోటు ఇచ్చి చిల్లర అడిగినప్పుడు అతడు జేబులోంచి పెద్దనోట్ల కట్ట తీసి చిల్లరిస్తూ ఉంటే చూసి అసూయపడటం, అతన్ని ఒక యాభై అప్పు అడుగుదామా అనిపించి మాట నోటిదాకా వచ్చి మానెయ్యటం జరిగింది.

మరొకసారి సినిమాకి వెడదామని అనుకుని బయలుదేరుతూ ఎదురుపడిన మామూలు మనిషికి అయిదూ ఇచ్చేసి ఇంట్లో పిల్లవాడి రంగు ఫిల్ములు చూసుకుంటూ ఉండి పోవడం కూడా జరిగిపోయింది.

ఆఫీసుపోస్టుమేన్ కాక తన వీధికి పొద్దున్నపోస్టుమేన్, సాయంత్రం పోస్టుమేన్, టెలిగ్రాం మనిషీ అంటూ ముగ్గురు వేరువ్యక్తులు ఉన్నారనీ, ఇద్దరు మనుషులు తన రోడ్డుశుభ్రతని, ఇద్దరు మనుషులు డ్రైనేజిని కాపాడుతున్నారని, తను తరచుగా వెళ్ళే హోటల్ సర్వర్ చాలాకాలం నుంచి తనని ప్రత్యేకంగా గమనించి సర్వింగ్ చేస్తున్నాడనీ, పక్కవీధిలో లైబ్రరీ గుమాస్తా తనని గమనించి పుస్తకాలిస్తున్నాడనీ, నమ్మమంటే నమ్మేశాడు.

తనకి తెలిసిన ఆఫీసుల్లో ప్యూన్లు ఆరుగురికి డబ్బులిస్తూ వాళ్ళపేర్లు అడిగి తెలిసేసుకున్నాడు.

డైరీలో పేజీలో సగంపైగా ఎంట్రీలు పడ్డాక 'నావల్ల కాదు' అనుకున్నాడు. దసరానాడు రాత్రికి పేజీ నిండాక రాత్రంతా కూడుకుని తను కొసరి కొసరి తగ్గించి ఇచ్చినదే రెండువందల పద్ధెనిమిది రూపాయలు అని లెక్కవేసుకుని అంతడబ్బుతో ఏవేమి చెయ్యవచ్చునో ఊహించుకుంటూ ఉంటే రాత్రి రెండున్నర కల్లా నిద్ర పట్టేసింది.

ఆ మర్నాడు నిద్రలేచి కేలండరు చూసి 'అయ్యబాబోయ్ దసరా ఇంక మూడువందల అరవైనాలుగు రోజులే ఉంది' అనుకున్నాడు.

★ ★ ★


ఈ స్టేజిలో సాందీపరావు మామయ్య వచ్చాడు. సుందరరావు ఆయనింట్లోనే చిన్నప్పుడు పెరిగాడు. ఇద్దరికీ చనువెక్కువ.

సుందర్రావు అప్పుడు డైరీ చూస్తూ నవరసాలలో ఒకటి, రెండు తప్ప అన్నీ పోషిస్తున్నాడు. ఆయన సుందర్రావు వెనకజేరి డైరీ చూసి చిరునవ్వు నవ్వాడు.


'ఎందుకు మామయ్యా నవ్వుతావు?' అన్నాడు సుందర్రావు ఉక్రోషంగా.

'నవ్వడానికేముందోయ్. ఎలాగూ ఇచ్చావుగా ఇంకబాధదేనికి? హాయిగా మర్చిపో.

## పరిచయం



కె. సూర్యనారాయణమూర్తి



కె. రామచంద్రరావు

సోదరులమైన మేము "కాశీనాథ & కాశీనాథ" కలం పేరుతో 1964 నుంచి కథలు రాస్తున్నాం.

మాకుహాస్యప్రియ కథల పోటీలో ఓ కథకు ప్రథమ బహుమతి, ఆంధ్రభూమి కథల పోటీలో ద్వితీయ బహుమతి, ఆంధ్రజ్యోతి కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి, ఆంధ్రజ్యోతి కవితల పోటీలో ప్రథమ బహుమతి లభించాయి.

మా కథకు కన్సొలేషన్ బహుమతినిచ్చిన 'అమృత్‌కిరణ్' ఎడిటర్ గారికి కృతజ్ఞతలు.

కాశీనాథ
(కె. సూర్యనారాయణమూర్తి)
అసిస్టెంట్ ఇంజనీర్,
సి.ఇ.ఆర్.పి.చీఫ్ ఇంజనీర్ ఆఫీస్
ధవళేశ్వరం.

కాశీనాథ
(కె. రామచంద్రరావు)
లెక్చరర్
సి.ఎస్.ఆర్.శర్మ కాలేజీ
ఒంగోలు.

## సహాయం

"చిన్న సహాయం చేస్తారా డాక్టర్ గారూ"

"చెప్పండి"

"ఓ పది రూపాయలు అప్పిస్తే పక్క వీధిలోని డాక్టర్ గారి దగ్గరకెళ్తా"

-కె.వి.మధుసూదనరావు,కాకినాడ.

## గ్రావీరా అందగాడు



పూనా నగరానికి చెందిన విక్రం సింగ్ సలూజా, ఈయేటి మేటి అందగాడుగా ఎన్నికయ్యాడు. కామర్స్ పట్టభద్రుడూ, టెన్నిస్ ఆటగాడైన సలూజా.. టెన్నిస్‌కీ జీవితానికి సారూప్యమున్నదా అన్న ప్రశ్నకు.. రెండూ కష్టించి కృషిచేయవలసినవే అప్పుడే ఉత్తమ ఫలితాలు పొందగలం అని జవాబిచ్చాడు. ఒక లక్ష రూపాయలూ, బంగారు పతకం సాధించిన సలూజా, మోడలింగ్ వృత్తిలో స్థిరపడదలిచాడు.

-మధుర.

తప్పనిసరి ఖర్చుగదా?' అన్నాడాయన.

'రూపాయా, రెండా మర్చిపోవడానికి? రెండువందల పద్దెనిమిది రూపాయలు. పది రూపాయల ఖర్చుకూడా ఆలోచించి చెయ్యాల్సిన పరిస్థితిలో ఒక్కనెలలో ఇన్ని రూపాయల ఖర్చు వచ్చిందంటే మాటలా? నేనూ, రేణుకా సరిగ్గా సినిమాలు కూడా చూడటం లేదు. సినిమా చూస్తే పాతిక రూపాయలు ఖర్చు అవుతుందని, అలా అని చూస్తూ చూస్తూ రెండువందల పద్దెనిమిది రూపాయలు ఒక్కనెలలో ఊరికే ఇవ్వాలంటే తట్టుకోగలనా?' అన్నాడు సుందర్రావు.

సాందీప మామయ్య సుందర్రావు కొడుకు బాబుని పిలిచాడు.

'నీకు పన్నెండో ఎక్కం.వచ్చునా?' అని అడిగాడు.

'వచ్చు'

'చెప్పు'

'పన్నెండు ఒకట్లు పన్నెండు, పన్నెండు రెండ్లు ఇరవైనాలుగూ... అంటూ పన్నెండు పదులు దాకా చెప్పాడు. ఆపైన అతనికి రాదు.

'నీకు వచ్చా?' అన్నాడాయన సుందర్రావు కేసి తిరిగి.

దేనికి అడుగుతున్నాడో తెలియక అనుమానంగా చూసి 'ఎందుకు?' అన్నాడు సుందర్రావు.

'వచ్చా? ఆ సంగతి చెప్పు'

సుందరరావు తటపటాయిస్తొంటే రేణుక ఆదుకుంది. 'అదికాదు బాబాయిగారూ? పద మూడో ఎక్కం కష్టంగాని పన్నెండో ఎక్కం కష్టం ఏముంది?' అంది.

'అన్నిటికన్నా కష్టమైంది పన్నెండో ఎక్కమే. చాలామందికి రాదు' అని సుందర్రావుకేసి తిరిగి 'నీకు వచ్చా చెప్పవోయ్?' అన్నాడు.

సుందర్రావు ఇంకా అనుమానంగా చూసి 'వచ్చు ఏం?' అన్నాడు పన్నెండో ఎక్కం మనసులో సాధ్యమైనంత తొందరగా వల్లించుకుంటూ.

'రాదు. బాబుకి తెలిసినంత కూడా నీకు రాదు' అన్నారాయన.

సుందర్రావుకీమాటు ధైర్యం వచ్చింది. 'బాబుకి వచ్చిందంతా చెప్పమంటావా ఏమిటి?' అన్నాడు.

'అక్కర్లేదు. నీకు రాదని నాకు తెలుసు. పన్నెండో ఎక్కంతెలిస్తే పన్నెండు ఇరవై రెండువందల నలభై అనీ, అది రెండువందల పద్దెనిమిది కన్నా ఇరవైరెండు ఎక్కువేననీ తెలియక ఇంత బాధ ఎందుకు పడతావు?' అన్నారాయన.

సుందర్రావుకి అర్థం అయిపోయింది. దసరా అంటే భయం పోయింది.

ప్రతీ సంవత్సరం జనవరి ఫస్టుకి గ్రీటింగు కార్డులు ముఖ్యమైన స్నేహితులకీ, బంధువులకీ పంపుతాడు. దానికి సుమారు అరవై రూపాయలు ఖర్చు అవుతుంది. దీపావళికి నూరు రూపాయలు ఖర్చు అవుతుంది.


ప్రతీనెలా జీతం రాగానే గ్రీటింగు కార్డులకి అని రాసి ఉన్నకవర్లో అయిదు రూపాయలూ, దీపావళి అని రాసి ఉన్న కవర్లో పది రూపాయలూ, దసరాకి అని రాసి ఉన్న కవర్లో ఇరవై రూపాయలూ పెట్టేస్తున్నాడు సుందర్రావు. అదో అలవాటు అయిపోయింది.

ఇప్పుడు సుందర్రావు 'దసరా ఎప్పుడోయ్?"

'బాబూ దీపావళికి ఎన్ని టపాసులు కాలుస్తావురా?'

'జనవరి ఫస్టు ఇంకెన్నాళ్ళుంది రేణుకా?' అని ధైర్యంగా మాట్లాడగలుగుతున్నాడు.

★




కె.భగవాన్ రెడ్డి, కార్టూనిస్ట్, మార్టేరు - 534 122, పశ్చిమ గోదావరి - జిల్లా.